నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 29, అక్టోబర్ 2023
పేజీలు: 04



## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి ఉష పరామర్శ

3





# కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రజా ఆశీర్వాద సభలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు
- స్టేషన్ ఘనపూర్ ప్రజా ఆశీర్వాద సభలో రాష్ట్ర మంత్రి హరీష్‌రావుతో కలిసి పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్..

స్టేషన్ ఘనపూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 28:

**తెలంగాణలో కాంగ్రెస్** పార్టీ ద్రోహుల చేతిలోకి వెళ్ళిందని మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. అవినీతిపరుల పార్టీగా మారిందని విమర్శించారు.ప్రజలు చైతన్యవంతులుగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలోనే స్టేషన్ ఘనపూర్ బాగా అభివృద్ధి చెందింది. కడియం శ్రీహరి, రాజయ్య నియోజకవర్గానికి తమదైన శైలిలో తమ మార్క్ చూపెట్టారు..ఈ ప్రాంతాన్ని మిగతా 2లో..



2

## మండలంలో తప్పిన కోతుల బెడద

- కోతులు లేకుండా చేస్తూ రైతులకు సహాయపడుతున్న ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్..

## ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై చిన్నారుల అభిమానం

- నామినేషన్ డిపాజిట్ కోసం పాకెట్ మనీ అందజేసిన చిన్నారులు

2వ పేజీలో..



ఫోకస్ న్యూస్
ఆదివారం 29, అక్టోబర్, 2023





# కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి



(మొదటిపేజీ తరువాయి..)

అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత సీఎం కేసీఆర్. మరోసారి ప్రజలు సీఎం కేసిఆర్ గెలిపిస్తున్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తున్నాం కడియం శ్రీహరి ముందు చూపు వున్న నాయకులు వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. భారీ మెజారిటీతో కడియం శ్రీహరి గెలిపిస్తారు..అని సభతో మాకు అర్థమైంది.ప్రజలు కడియం శ్రీహరిని నిండు మనస్సుతో గెలిపించాలని కోరారు..తెలంగాణలో బీజేపీ డకౌట్, కాంగ్రెస్ రనౌట్, బీఆర్ఎస్ సెంచరీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## మండలంలో తప్పిన కోతుల బెడద

పెద్దవంగర ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబరు28:

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో కోతుల బెడద నివారణకు చర్యలు చేపడుతునందున మండలంలోని ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ వారు కోతులను పడుతున్నారు అని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య తెలియజేశాడు. శనివారం మండలంలోనీ పోచంపల్లి గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కోతుల నివారణ చర్యలను చేపట్టారనీ ఐలయ్య తెలిపాడు. పంటలు,వరి పొలాలు ఇతర పంటలు చేతికి వచ్చే సమయంలో కోతులు ఎక్కువ సంఖ్యలో వచ్చి రైతులకు నష్టాన్ని కలిగిస్తున్న సమయంలో రైతులకు జరుగుతున్న నష్టాన్ని చూసి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు ఆధ్వర్యంలో కోతుల నివారణ చర్యకు శ్రీకారం చుట్టారు. మండలంలోనీ అన్ని గ్రామాలలో ఉన్న కోతులను పట్టించడం జరుగుతుందనీ,పట్టిన కోతులన్నిటిని దూరంగా పెద్ద అడవిలో వదిలి వేస్తున్నారు. అలా అడవిలో వదిలి వేయడానికి అక్కడి అటవీ శాఖ అధికారుల సమక్షంలో కోతులను అడవిలో వదులుతారని ఇలా చేయడం కోతుల బెడద తో బాధ పడుతున్న రైతులకు ఎంతో మేలు జరుగుతది అని ఐలయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక రైతులు ఆనందాన్ని వ్యక్తంచేస్తు ఎర్రబెల్లి ట్రస్ట్ కు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి గోపాల్ రావు, మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి,మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, సలీదండి సుధాకర్, బొమ్మకల్ ఎంపీటీసీ బానోత్ రవీందర్, మాజీ జడ్పీటీసీ జాటోత్ కమలాకర్,మండల %దీజ% సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్రసాని సమ్మయ్య పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై చిన్నారుల అభిమానం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 28:

అచ్చంపేటలో చిన్నారుల నుండి వృద్ధుల వరకు సైతం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అభిమానాన్ని చురగొంటున్నారు. అచ్చంపేటకు చెందిన అన్నదమ్ములు ఇద్దరు చిన్నారులు సోమేష్ చౌహన్ 5వ. తరగతి, వరుణ్ చౌహన్ 3వ. తరగతి చదువుతు న్నారు. వీరు ఇద్దరు ప్యాకెట్ మనీ కోసం దాచుకున్న డబ్బులను ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు అందజేశారు. శనివారం అచ్చంపేటలో ఎమ్మెల్యే గువ్వల నివాస గృహంలో కలసి దాచుకున్న డబ్బులను రూ:3,220/-చిన్నారులు అందజేశారు. అచ్చంపేట బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడవసారి నామినేషన్ వేయనున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు డిపాజిట్ కోసం తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులు చిన్నారులు తమకోసం దాచుకున్న ప్యాకెట్ మనీ అందించి చిన్నారులకు సైతం గువ్వల బాలరాజు పై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. గువ్వల బాలరాజు అంటే చిన్నారుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి గుండెల్లో ఆత్మాభిమానాన్ని పెంచుకున్న నాయకుడిగా ప్రజలు చర్చించుకుంటున్నారు. చిన్నారులు తమ ప్యాకెట్ మనీని ఇచ్చి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అప్పులు చేర్చుకొని వారితో కాసేపు గడిపారు.



# మేడ్చల్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

## పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, వేముల కేశవనాదం గౌడ్



**మేడ్చల్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 28:**

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు కోసమై పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా పిర్జాదిగూడలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళా మణులకు 500 కి గ్యాస్ సిలిండర్ ఇవ్వడం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేయూత పేరుతో 4000 రూపాయల పింఛన్ రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరుతో 10 లక్షలు మహాలక్ష్మి పేరుతో మహిళలందరికీ 2500 ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు పేరుతో అందరికీ ఇల్లు కట్టించడం మరియు మేనిఫెస్టో లో ఉన్న పథకాలు చేస్తామని అదేవిధంగా మేడ్చల్ లో భారీ మెజారిటీతో వజ్రేశ్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ ఎంపీటీసీ



వేముల కేశవనాదం గౌడ్ శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి రెడ్డి మహేందర్ రెడ్డి మరియు
భాస్కర్ కూమార్ శ్రీలత నందిని రంజిత్ రెడ్డి సురేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి ఉష పరామర్శ

**పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 28:**

మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్య కారణాలతో పలువురు మృతి చెందగా బాధిత కుటుంబాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి, ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పరామర్శించారు. మండలంలోని మల్లంపల్లి శివారు హట్యా తండాకు చెందిన అజ్మీరా చంద్రు నాయక్ (80), భీక్యా నాయక్ పెద్ద తండా వార్డు సభ్యుడు బానోత్ దేవేందర్ తల్లి మంగీ (60) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న ఉషా దయాకర్ రావు శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మంత్రి దయాకర్ రావు సహకారంతో బాధిత మృతుల కుటుంబాలకు చేయూత అందిస్తామని అన్నారు. ఉషా దయాకర్ రావు వెంట జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస రావు, మల్లంపల్లి ఎంపీటీసీ గుగులోతు వసంత జుమ్మిలాల్, సర్పంచులు బానోతు మహేందర్, గుగులోతు వాలు నాయక్, మాజీ జెడ్పీటీసీ గుగులోతు పార్వతి, బీఆర్ఎస్ పార్టీ మల్లంపల్లి అధ్యక్షుడు పోషాల వెంకన్న, నాయకులు గుగులోతు జుమ్మిలాల్, గర్వందుల మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వెంకన్న తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి

# సోనియా రుణం తీర్చుకోవాలి

## కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపునకు గ్రామాల్లో విస్తృత ప్రచారం



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 28:**

కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి తెలంగాణా రాష్ట్రం ఇచ్చిన ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధి రుణం తీర్చు కోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుంద మల్లికార్జున్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతల రాజ్ గోపాల్ లు అన్నారు,, శనివారం అమ్రాబాద్ మండల పరిధిలోని మాధవానిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపు కోసం దళిత వాడలలో ఇంటి ఇంటి ప్రచారం చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్,6 కార్డ్స్ పథకం గురించి ప్రజలకి వివరించడం జరిగింది. రాహూల్ గాంధీ ప్రజాస్వామిక వాది అన్నారు. అలాంటి నాయకుడు ప్రధాని కావాలన్నారు. మరో సారి ఇందిరమ్మ రాజ్యం రావడానికి ప్రతి ఒక్కరూ కంకరభద్రులు కావాలని కోరారు., కులం లేదు మతం లేదంటు నియోజకవర్గ ప్రజలను కలుపుకుంటూ ప్రజా వైద్యుడు డాక్టర్ వంశీకృష్ణ మన ప్రాంతం వాసి అని, మన ఇంటి మనిషి నీ ప్రతి ఒక్కరూ ఆదరించి గెలిపించాలన్నారు, దళితుల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద ప్రతీ కుటుంబానికీ రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. రూ.5 లక్షల ఇంది రామ్మ ఇండ్లు,, రూ. 500 లకే సిలిండర్, మహిళా లకు ఉచిత బస్ ప్రయాణం, ప్రతి మహిళా కు రూ. 2500 నగదు రూపంలో ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదులు, శేకర్, ఆధి నారయణ, నంద, రాముడు, నారి, రాజు, బద్రి,కుమార్, కాశీ పాండియన్, జక్క రాజేందర్, చంటి, మహేశ్, రాముడు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

